క్లుప్తంగా

ఏసీపీకి సన్మానం

సత్తుపల్లిరూరల్: ఏసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన బొజ్జ రామానుజంను బుధవారం పీఆర్టీయూ మాసపత్రిక సబ్ ఎడిటర్, గురుజ్యోతి వ్యవస్థాపకుడు చిత్తలూరి ప్రసాద్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ మండల శాఖ అధ్యక్షుడు వేము రత్నాకర్, రాష్ట్ర బాధ్యులు టి.ప్రసాద్, ఆల్‌మెవా రాష్ట్ర అధ్యక్షుడు మహమ్మద్ ఆదిల్‌షరీఫ్, గురుజ్యోతి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాదిరెడ్డి సుబ్బారెడ్డి, దారా యేసురత్నం, సాయిరాం, వెంకటేశ్వరరావు, హరికిరణ్, బాషావలి పాల్గొన్నారు.

అమరుల ఆశయాలను సాధించాలి

చింతకాని: అమరుల ఆశయ సాధన దిశగా ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు కృషి చేయాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు లంకా వెంకటేశ్వర్లు తెలిపారు. మండలంలోని నాగిలిగొండ గ్రామంలో మాదిగ అమర వీరుల సంస్మరణ దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ జరిగే వరకు ప్రతి ఒక్కరూ పోరాడాలన్నారు. ఎస్సీ వర్గీకరణ పోరాటంలో అసువులు బాసిన గ్రామానికి చెందిన చాట్ల కాంతారావు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎమ్మార్పీఎస్ చింతకాని, ముదిగొండ మండలాల అధ్యక్షులు దారెల్లి ధర్మయ్య, కొత్తపల్లి నర్సింహా, నాయకులు బాబు, రాజేష్, రంగయ్య, పరమజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలి

పెనుబల్లి: గొర్రెల సహకార సంఘం ఎన్నికలు సక్రమంగా నిర్వహించాలని తెలంగాణ గొర్రెల, మేకల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు మామిళ్ల వెంకటేశ్వరరావు అన్నారు. గ్రామ స్థాయిలో జరగాల్సిన ఎన్నికలు విధి విధానాలు తెలపకుండా సొసైటీ సభ్యులకు తెలియకుండానే గుట్టు చప్పుడు కాకుండా నామినేషన్ల ప్రక్రియ సాగుతుందన్నారు. ఎన్నిక గురించి గొర్రెల పెంపకం దారులకు అవగాహన కల్పించాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఫౌండ్లరీఫారమ్స్ జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

ముదిగొండ: బాయిలర్ ఫౌండ్లరీఫారమ్స్ జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా, జిల్లా అధ్యక్షుడిగా ముదిగొండ మండలం గోకినేపల్లికి చెందిన మీగడ శ్రీనివాస్‌యాదవ్ బుధవారం ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఫౌండ్లరీ ఫారమ్స్ రైతులకు జిల్లాలో తీవ్ర నష్టం జరుగుతుందని, తక్షణమే వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కరించాలని కోరారు.

విగ్రహ ఏర్పాటుకు విరాళం

తల్లాడ: మండలంలోని కుర్నవల్లి గ్రామంలో అయ్యప్ప దేవాలయంలో ప్రతిష్ఠ చేయనున్న 15 అడుగుల ఆంజనేయ స్వామి రాతి విగ్రహానికి చింతకుంట్ల రాజపూర్ణమ్మ బుధవారం రూ.30 వేలు విరాళం అందించారు. ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం, బీమవరం గ్రామస్తురాలు జానకి ఈ చెక్కును ఆలయ కమిటీ చైర్మన్ అన్నెం కోటిరెడ్డికి అందజేశారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కల్లూరు రూరల్: వాహనాల డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని పెనుబల్లి సీఐ హనూక్ సూచించారు. కల్లూరు మండలం పెద్దకోరుకొండిలో బుధవారం సాయంత్రం వాహనాల యజమానులు, డ్రైవర్లకు అవగాహన కల్పించారు. కల్లూరు మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణానికి సంబంధించి మట్టి రవాణా చేస్తున్న వాహనాలతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఇకనైనా డ్రైవర్లు నిబంధనలు పాటించాలన్నారు. ఎస్సై రఘు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గేదె యజమానికి నష్టపరిహారం

కల్లూరు రూరల్: కల్లూరు సమీపంలోని లక్ష్మా తండాకు చెందిన రైతు బానోతు రవినాయక్‌కు చెందిన గేదె గత ఏడాది జూన్‌లో విద్యుదాఘాతంతో మృతి చెందింది. ఈ మేరకు బుధవారం విద్యుత్ శాఖ అధికారులు ఆయనకు రూ.40 వేల నష్టపరిహారం చెక్కు అందజేశారు. ఏఈ గణేష్, హనుమతండా సర్పంచ్ ధరావత్ మోహన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకు సేవలను ఉపయోగించుకోవాలి

ముదిగొండ: ప్రతి ఒక్కరూ ఏపీజీవీబీ బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఏపీజీవీబీ మేనేజర్ రవిచంద్ర అన్నారు. ముదిగొండ బ్యాంకు ఎదుట, ఖాతాదారులకు, ప్రజలకు ఆర్థిక అక్షరాస్యతపై కళాజాత నిర్వహించారు. కళాజాతలో ఆన్‌లైన్ మోసాలపై కళా బృందంచే ఖాతాదారులకు అవగాహన కల్పించారు. ఖాతాదారులు ప్రభుత్వం అందిస్తున్న బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో బ్యాంకు సిబ్బంది, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

‘పది’కి పక్కా ప్రణాళిక

- ప్రభుత్వ బడుల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ
- వంద శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి
- ప్రతీ రోజూ ప్రత్యేక పరీక్షలు
- వెనుక బడిన విద్యార్థులపై దృష్టి



సత్తుపల్లి ప్రభుత్వ పాఠశాలలో పరీక్ష రాస్తున్న ఎస్సెస్సీ విద్యార్థులు

పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు సర్కారు బడుల్లో విద్యాశాఖాధికారులు పక్కాగా ప్రణాళికలు అమలు చేస్తున్నారు. దీనికోసం నిత్యం మూడు గంటల పాటు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ఎప్పటికప్పుడు జిల్లా, మండల స్థాయి అధికారులు పర్యవేక్షణలో ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. వారికి అవసరమైన మెటీరియల్ అందించడమే కాకుండా స్నాక్స్ కూడా అందిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులను గుర్తించి సబ్జెక్టుల వారీగా తార్ఫీదు అందిస్తూ.. వంద శాతం ఫలితాలు సాధించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు కృషి చేస్తున్నారు.

సత్తుపల్లిటౌన్/వైరారూరల్: సత్తుపల్లి మండలంలో 12 హైస్కూల్స్‌లో 716 మంది విద్యార్థులు ఉన్నారు. తల్లాడలో 7 హైస్కూల్స్‌లో 177 మంది, పెనుబల్లిలో 7 హైస్కూల్స్‌లో 326 మంది, కల్లూరులో 9 హైస్కూల్స్‌లో 306, వేంసూరులో 8 హైస్కూల్స్‌లో 255 మంది విద్యార్థులు చదువుతున్నారు. సత్తుపల్లి డివిజన్‌లో 43 ప్రభుత్వ హైస్కూల్స్‌లో మొత్తం 1780 మంది టెన్త్ విద్యార్థులు చదువుతున్నారు.

వైరా మండలంలో..

వైరా మండలంలో 9 హైస్కూల్స్, 6 రెసిడెన్షియల్ పాఠశాలలు కలిసి మొత్తం 15 సర్కారు బడుల్లో 616 మంది విద్యార్థులు ఉన్నారు. సర్కారు బడుల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో... హెచ్‌ఎంలు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థుల అభ్యాసన సామర్థ్యానికి అనుగుణంగా వారి విభజన నిర్వహించి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

పిల్లల దత్తత..

పాఠశాలల్లోని నాలుగురైదుగురు పిల్లలకు ఒక ఉపాధ్యాయుడు చొప్పున దత్తత తీసుకొని ప్రతి రోజు తెల్లవారుజామున 5 గంటల కల్లా లేచి చదువుకునేలా శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆయా సబ్జెక్టుల లో వెనుబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ప్రస్తుతం ప్రీఫైనల్ పరీక్షలు మంగళవారంతో ముగియనున్నాయి. ఈ ఫలితాల ఆధారంగా సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులకు మరింత తర్ఫీదు ఇచ్చేందు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

భవిష్యత్‌కు పునాది..

పాఠశాల విద్యార్థులకు పదో తరగతి తొలి మెట్టు. గతంలో పది పరీక్షలకు 11 పేపర్లు ఉండగా గతేడాది నుంచి ప్రభుత్వం దానిని 6 పేపర్లు కుదించింది. దీంతో ఉపాధ్యాయులు పాఠ్యాంశ బోధనే కాకుండా వారికి ప్రేరణ కలిగే విషయాలను చెబుతూ ఉత్తేజ పరుస్తున్నారు. ఈ ఏడాది పదికి పదికి మార్కులు సాధించిన వారికి ప్రోత్సాహక బహుమతులు అందజేస్తామని ఆసక్తి కల్పిస్తున్నారు. ఆత్మ విశ్వాసంతో పరీక్షలు రాసేలా ప్రతిరోజు స్లిప్‌టెస్టులు, వారంతపు పరీక్షలు నిర్వహిస్తున్నారు.



వైరా: గరికపాడు జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృశ్యం

ప్రత్యేక తరగతులు ఇలా..

పది పరీక్షలకు సమయం ఆసన్నమైంది. ప్రతి రోజు ఉదయం గంటన్నర పాటు ఒక సబ్జెక్టు వారీగా ప్రత్యేక తరగతులు నిర్వహించి మధ్యాహ్నం 3 గంటలకు ఆ సబ్జెక్టుపై విద్యార్థులకు పరీక్ష నిర్వహించి విద్యార్థుల ప్రతిభను పసిగడుతున్నారు. అదే విధంగా సాయంత్రం 4.30 గంటల నుంచి 6 వరకు మరో సబ్జెక్టుపై తార్ఫీదు ఇస్తూ.. మరోసాటి రోజు దానిపై పరీక్ష నిర్వహిస్తున్నారు.

పరీక్షలంటే భయం పోయేలా..



పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం పోయేలా అవగాహన కల్పిస్తున్నాం.. ప్రీ ఫైనల్ పరీక్షలురాసిన తర్వాత ఒత్తిడి లేకుండా ఆత్మ విశ్వాసంతో వార్షిక పరీక్షలు రాసేలా సన్నద్ధం చేస్తున్నాం. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.

– వీర్ల సరోజిని, ఎన్టీఆర్‌నగర్ హైస్కల్ హెచ్‌ఎం, సత్తుపల్లి

10 జీపీఏ సాధిస్తా..



పదో తరగతి పరీక్షల్లో 10 జీపీఏ సాధిస్తాననే నమ్మకం ఉంది. మా హెచ్‌ఎం మేడం, ఉపాధ్యాయులు మాకు ఎప్పటికప్పుడు సందేహాలు నివృత్తి చేస్తున్నారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రోత్సహిస్తున్నారు.

– బి.వర్ష, పదో తరగతి, ఎన్టీఆర్‌నగర్ హైస్కూల్, సత్తుపల్లి

అర్థమయ్యేలా చెబుతున్నారు..



అన్ని సబ్జెక్టుల సార్లు మాకు అర్థమయ్యేలా ఒకటికి రెండుసార్లు చెబుతారు. బోర్డులపై లెక్కలు చేయిస్తారు. ఎప్పటికప్పుడు టెస్టులు నిర్వహిస్తారు. సాయంత్రం స్నాక్స్ కూడా ఇస్తారు. పదో తరగతిలో 10/10 గ్రేడ్ సాధించేలా కష్టపడుతున్నాను.

– ఆర్.హారిక, పదో తరగతి, రెబ్బవరం జెడ్పీహెచ్‌ఎస్, వైరా

పేదల జీవితాల్లో కంటి ‘వెలుగు’



చింతకాని: కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీ చైర్మన్ కమల్ రాజు

చింతకాని/సత్తుపల్లిరూరల్/ముదిగొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు కార్యక్రమం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎంపీపీ దొడ్డా హైమావతి, జెడ్పీటీసీ సభ్యురాలు పి.దుర్గ అన్నారు. బుధవారం చింతకాని మండలంలోని మత్కేపల్లి గ్రామంలో.. లింగాల కమల్‌రాజు, సత్తుపల్లి మండలం బేతుపల్లి గ్రామంలో ఎంపీపీ హైమావతీ, సర్పంచ్ పి.శ్రీనివాసరావు, ముదిగొండ మండలంలోని ఖానాపురంలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో జెడ్పీటీసీ దుర్గ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలను అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ గొప్ప ఆలోచనతో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ కొండలరావు, ఎంపీటీసీ తిరుపతి భాగ్యలక్ష్మీ, ఎంపీపీ పూర్ణయ్య, జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతురావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యులు రమేష్, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ రవీంద్ర ప్రసాద్, మండల వైద్యాధికారి వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ కృష్ణారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి బాబురావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పుల్లయ్య, గంగారం పీహెచ్‌సీ సీహెచ్‌ఓ ప్రమీలారాణి, పంచాయతీ కార్యదర్శి రవితేజ, పద్మ, సంధ్య, సర్పంచ్ మాళోజి ఉష, ఎంపీడీఓ శ్రీనివాసరావు, ఎంపీఓ సూర్యనారాయణ, డాక్టర్ అరుణదేవి, వైద్య సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల ధర్నా



మధిర: మాట్లాడుతున్న శీలం నరసింహారావు



సత్తుపల్లిలో ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

మధిర/సత్తుపల్లి: పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్స్, హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. మధిర ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయం వద్ద, సత్తుపల్లి సీడీపీఓ కార్యాలయం ఎదుట అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సీఐటీయూ రాష్ట్ర నాయకుడు చలమాల విఠల్, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్వాడీ టీచర్లు, వర్కర్లు మూడు రోజులు పాటు సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2018లో పెంచిన వేతనం ఏరియర్స్ తో ఇవ్వాలని, 2017 టీఏ, డీఏ బకాయిలు మొత్తం చెల్లించాలని కోరారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, పని భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం మధిరలోని స్థానిక వైఎస్ఆర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమాలల్లో కార్యక్రమంలో మల్లూరు చంద్రశేఖర్, కొలికపోగు సర్వేశ్వరరావు, సుశీల, ఉదయశ్రీ, జీవమ్మ, లలిత, నాగేంద్ర, లక్ష్మి, రామేశ్వరి, మహాలక్ష్మి, రాజ్యలక్ష్మి, శారద పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి



ఫిజియోథెరపీ చేస్తున్న వైద్యురాలు వసంత

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో బుధవారం ఫిజియోథెరపీ సేవలను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మండలంలో పాక్షిక అంగవైకల్యం కల్గిన పిల్లలకు ఉచితంగా ఈ సేవలను అందజేస్తామని, దీంతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందని తెలిపారు. పాక్షిక అంగవైకల్యం కలిగిన పల్లలకు అవసరమైన వారికి పరికరాలను అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, దస్లీ, తిరపయ్య, భవిత కేంద్రం సంరక్షురాలు లలితకుమారి తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల నిరసన



వైరా: డీఈ కార్యాలయం ఎదుట ఆందోళన చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు



సత్తుపల్లి: విద్యుత్ డివిజన్ కార్యాలయం ఎదుట..



మధిర: నిరసన తెలుపుతున్న విద్యుత్ ఉద్యోగులు

సత్తుపల్లి/మధిర/వైరా: విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఉద్యోగులకు పీఆర్సీ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం విద్యుత్ ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. మధిర సబ్ డివిజన్ కార్యాలయం వద్ద, సత్తుపల్లి డివిజన్ విద్యుత్ కార్యాలయం ఎదుట, వైరా ట్రాన్స్‌కో డీఈ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నరసనలు తెలిపారు. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసాచారి, రమణారెడ్డిలు, విద్యుత్ శాఖ జేఏసీ నాయకులు మాట్లాడుతూ.. 2018లో పీఆర్సీ అమలు జరిగినప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్ విద్యుత్ ఉద్యోగులకు ఇస్తున్న పీఆర్సీని 3 నుంచి 5 శాతం పెంచి న్యాయం చేస్తామన్నారని, కానీ 2022 ఏప్రిల్ నుంచి సంవత్సర కాలంగా రావాల్సిన పీఆర్సీని ఇప్పటి వరకు అందివ్వలేదన్నారు. దీంతో ఉద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ఆర్టిజెన్స్ స్పెషల్ పేని బేసిక్‌లో కలపాలని, రెగ్యులర్ ఉద్యోగులకు అందిస్తున్న సదుపాయాలను విద్యుత్ ఉద్యోగులకు కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే పీఆర్సీ అమలు చేసి, విద్యుత్ ఉద్యోగుల సమస్యలను తీర్చాలని వారు విజ్ఞప్తి చేశారు. లేని యెడల రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను లేవదీస్తామన్నారు. నిరసన తెలిపిన వారిలో డీఈ రాములు, ఏఈ శరత్ బాబు, 1104 రమణ, 327 మరియదాసు, ప్రసాద్, విద్యుత్ కార్మికులు, బీసీ సంఘం నాయకులు షణ్ముఖచారి, సీఐటీయూ నుంచి బుగ్గం వెంకటేశ్వర్లు, రామారావు, ఇస్మాయిల్, యూడీసీ రాములు, శ్రీనివాసాచారి, బలరాం పాల్గొన్నారు.

8వ రోజుకు చేరిన రిలే నిరాహారదీక్ష

కల్లూరు: ‘డబుల్’ఇళ్ల కేటాయింపులో అన్యాయం జరిగిందని లబ్ధిదారులు ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారానికి 8వ రోజుకు చేరుకుంది. లబ్ధిదారులకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు దామాల రాజు, భూక్యా శివకుమార్ నాయక్, ఎంపీటీసీ లక్కిరెడ్డి గోపిరెడ్డి, కర్నాటి వెంకటరెడ్డి, జానీపాషాలు దీక్షలో పాల్గొని మాట్లాడారు. లబ్ధిదారుల సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలన్నారు.

ఘనంగా జలబిందెల మహోత్సవం



జలబిందెలతో ఊరేగింపుగా బయలుదేరిన మహిళలు

ముదిగొండ: మండలంలోని కమలాపురంలో శ్రీకంఠమహేశ్వరస్వామి, శ్రీసురమాంబదేవీల ద్వితీయ కల్యాణ మహోత్సవం సందర్భంగా బుధవారం మహిళలు జలబిందెలతో ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. ఆలయం వద్ద మామిడి తోరణాలతో అలంకరించి గౌడ సంఘవారికి స్వామివారి మాలను ధరించారు. గుడి వద్ద గణపతిపూజ, పుణ్యహవచనం, స్వామివారికి పంచామృతస్నానం కార్యక్రమాలు నిర్వహించి పూజలు జరిపారు. అనంతరం స్వామివారికి బోనాలు సమర్పించారు. కల్యాణాన్ని పూజారులు ఏరుకొండ శ్రీనివాస్, మారగాని బిక్షపతిలు వైభవంగా నిర్వహించారు.

క్రీడలతో మానసికోల్లాసం

బోనకల్: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం రెండు రాష్ట్రాలస్థాయి క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బోనకల్ మండలం అనేక క్రీడా పోటీలను వేదికగా తయారైందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉపేందర్, శ్రీను, బ్రహ్మం, హన్మంతరావు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం

తల్లాడ: మండలంలోని పినపాక గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.25 లక్షలు మంజూరు చేయించిన సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యకు కృతజ్ఞతలు తెలుపుతూ బుధవారం ఆయన చిత్రపటానికి రజకులు, మహిళలు, బీఆర్ఎస్ అభిమానులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖా అధ్యక్షుడు నరసింహారావు, సొసైటీ డైరెక్టర్ జమలయ్య, రమేష్, కృష్ణ, గోపయ్య, సీతారాములు, తిరుపతయ్య, రాఘవేంద్ర, శ్రీను పాల్గొన్నారు.

వితరణల వెల్లువ..

పాఠశాలకు క్రీడా సామగ్రి వితరణ..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాల విద్యార్థులకు స్థానిక 4వ వార్డు కౌన్సిలర్ మట్టా ప్రసాద్ బుధవారం క్రీడా సామగ్రిని వితరణగా అందించారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలతో పాటు చదువులో కూడా రాణించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకట్రామయ్య, ఉపాధ్యాయులు, స్థానికులు శ్రీను, వలీ, శేఖర్, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


విద్యార్థులకు స్టడీ మెటీరియల్..

కారేపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను ఎస్సై పుష్పాల రామారావు అందించారు. బుధవారం మాణిక్యారం, కోమట్లగూడెం (గాంధీనగర్), విశ్వనాధపల్లి, గేట్ కారేపల్లి, పేరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు కస్తూర్బా ఫౌండేషన్ సహకారంతో ఎస్సై ఈ మెటీరియల్‌ను అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడారు. కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు భూక్యా రంగారావు, బిజ్జా రాము, హళావత్ ఇందిరాజ్యోతి, అజ్మీరా నాగేశ్వరరావు, భూక్యా కల్పన, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయానికి ..

పెనుబల్లి: పెనుబల్లి ముత్యాలమ్మ గుడి ఆవరణలో షెడ్డు నిర్మాణానికి గ్రామానికి చెందిన నాగుల వెంకటకృష్ణ గౌడ్ లక్ష రూపాయలు ఆర్థిక సాయం బుధవారం అందజేశారు. అలాగే ఆలయ గర్భగుడిలో అవసరమైన గ్రానైట్ రాయిని గ్రామానికి చెందిన మట్టా రాజేష్, సురేష్ సోదరులు అందజేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ఉన్నత లక్ష్యంతో చదవండి..



ఎర్రుపాలెం: పాఠశాలలో అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న దృశ్యం

ఎర్రుపాలెం/సత్తుపల్లిటౌన్: విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని బనిగండ్లపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ రమణారెడ్డి, డాక్టర్ కేకేఆర్ సీఎస్ఆర్ పాఠశాల డైరెక్టర్ చలసాని శ్రీవైష్ణవి అన్నారు. బుధవారం ఎర్రుపాలెం మండలకేంద్రంలోని గురుకుల పాఠశాల, కళాశాల పదో తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులు, సీఎస్ఆర్ పాఠశాల పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. గురువులకు మెమోంటోలు అందించారు. ఈ కార్యక్రమాలల్లో సీఎస్ఆర్ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసాద్, నిర్వాహకులు చలసాని హరీష్, సర్పంచ్ మొగిలి అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా టీడీపీ సభ్యత్వ నమోదు

సత్తుపల్లిరూరల్: టీడీపీ హయాంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఇంటింటా సభ్యత్వ నమోదు చేయసే కార్యక్రమాన్ని మండలంలోని రామానగరంలో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్తుపల్లి రూరల్ మండల కమిటీ కన్వీనర్ బొంతు శ్రీనివాసరావు మాట్లాడుతూ టీడీపీ హయాంలో ఉమ్మడి రాష్ట్రంలో ఎంతో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఈ అభివృద్ధిని ప్రజలకు వివరించడమే కాక సభ్యత్వాలు నమోదు చేయిస్తున్నట్లు చెప్పారు. నాయకులు బండారు చిన్నబాబు, కోట సత్యనారాయణ, బొందల లక్ష్మణ్, ముప్పుడి శ్యాంసుధాకర్, పాకలపాటి సీతారాములు, మన్నేని నాగార్జున్, యాలమర్తి రాజా, రాజులపాటి రాజేష్, దండు శివ తదిరులు పాల్గొన్నారు.

మాదిగ అమరవీరుల దినోత్సవం

ఎర్రుపాలెం: మండలకేంద్రంలో మాదిగ అమర వీరుల దినోత్సవాన్ని బుధవారం మహాజన సోషలిస్టు పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఎంఎస్‌ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్రాంతి మాదిగ, మండల కన్వీనర్ మేకల రమేష్ మాదిగ మాట్లాడారు. అమరవీరుల చిత్రపటాలకు నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రాజేష్, ప్రసాద్, మురళీ తదితరులున్నారు.

రేవంత్‌రెడ్డిపై దాడి సరికాదు

సత్తుపల్లి/కొణిజర్ల: పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ కిరాయి గుండాలు దాడి చేయడం సరికాదని సత్తుపల్లి కాంగ్రెస్ నాయకుడు రామిశెట్టి సుబ్బారావు, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొణిజర్ల సర్పంచ్ రామారావు అన్నారు. బుధవారం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యలయం, కొణిజర్లలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా రేవంత్‌రెడ్డి పాదయాత్రకు వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఆయనపై భౌతిక దాడులు చేయిస్తున్నారన్నారు. ఇది వారి ఓటమికి తొలి గుర్తింపన్నారు. ఆయా సమావేశాల్లో ఐ.కృష్ణ, కంభంపాటి కాంతారావు, ఎండి సమద్, మారబోయిన ప్రసాద్, బాజీ, ఖలీల్, ఫజల్‌బాబా, నాగేశ్వరరావు, పఠాన్, యూసుఫ్, దేవ ప్రియుడు, శ్రీను, ఏడుకొండలు, రాజబోయిన ప్రసాదరావు, వజ్రాల కృష్ణారెడ్డి, బచ్చు వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ జిల్లా నాయకుడు కొనకంచి శాంత కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వీయంబంజర్ బస్టాండ్‌లో చలివేంద్రం

పెనుబల్లి: వీయంబంజర్ బస్టాండ్‌లో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన రెండు చలివేంద్రాలను సత్తుపల్లి డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి బుధవారం ప్రారంభించారు. బస్టాండ్ ఆవరణలో వంగా సీతారామయ్య జ్ఞాపకార్థం దాత వంగా ఉదయ్‌కుమార్, మిట్టపల్లి వెంకటరామారావు జ్ఞాపకార్థం మిట్టపల్లి నరేంద్రకుమార్ సోదరులు ఏర్పాటు చేసిన చలివేంద్రాలను ఆమె ప్రారంభించారు. ఆర్టీసీ బస్సుల్లోనే ప్రయాణ సుఖమయం అని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఉదయ్‌శ్రీ , దాతలు ఉదయ్‌కుమార్, నరేంద్ర, కంట్రోల్ యరదేశి నరసింహారావు, స్థానికులు సాంబశివరావు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు కొత్త బస్టాండ్‌లో..

కల్లూరు: స్థానిక కొత్త బస్టాండ్‌లో ప్రయాణికుల కోసం వాటర్ కూలర్‌ను ఏర్పాటు చేయగా సత్తుపల్లి డీఎం రాజ్యలక్ష్మి, ఎస్సై రఘులు బుధవారం ప్రారంభించారు. రాజ్యలక్ష్మి సూపర్ మార్కెట్ నిర్వాహకులు కందుల వెంకటేశ్వరరావు కుమారులు రఘు, రమేష్ ఈ కూలర్‌ను సమకూర్చగా డీఎం, ఎస్సై వారిని అభినందించారు. అసిస్టెంట్ మేనేజర్ పి.విజయ, రైతు సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చలువాది నగేష్‌తో పాటు దారా సురేష్, కిన్నెర ఆనంద్, మరకల రత్నాకర్ పాల్గొన్నారు.

కొనసాగిన సామాజిక తనిఖీ ప్రజావేదిక



ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక దృశ్యం

కారేపల్లి : మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీ పథకం కింద 2019 అక్టోబర్ నుంచి మార్చి 2016 వరకు జరిగిన 6818 పనులకు గాను అయిన రూ.19.25 కోట్ల ఖర్చుకు సంబంధించిన వివరాలను బుధవారం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ప్రజా వేదిక ద్వారా సామాజిక తనిఖీ నిర్వహించారు. ఎంపీడీఓ చంద్రశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామాల వారీగా చేపట్టిన పనులపై నివేదికలను అందించారు. పలు పంచాయతీలలో బినామీపేర్లతో నిధులు దుర్వినియోగం జరిగినట్లు గుర్తించారు. సామాజిక తనిఖీ బృందం, ఆయా గ్రామాలలో పరిశీలించిన ఉపాధీ పనుల్లో ఎన్నో అవకతవకలు బయటకొస్తున్నాయి. మండల వ్యాప్తంగా వైకుంఠధామం, డంపింగ్‌యార్డు మెటీరియల్ పనులకు సంబంధించి, బిల్లులు లేనట్లు గుర్తించారు. ఈజీఎస్ పనులకు సంబంధించి ఉపాధి హామీ కూలీల మస్టర్ల నిర్వాహణ సరిగా లేనట్లు కనుగొన్నారు. పంచాయతీలలో మంజూరైన గొర్రెల షెడ్లకు సంబంధించి, నిబంధనల ప్రకారం పంచాయతీలలో నిర్మించలేదని, తమ నివేదికలో పేర్కొనడం విశేషం.